వీసీని కలిసిన ఏజీ వర్సిటీ ఉద్యోగినులు



వీసీకి సమస్యలు వివరిస్తున్న ఉద్యోగినులు

ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మహిళా ఉద్యోగులు బుధవారం వీసీ జానయ్యను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వీసీకి వివరించారు. ముఖ్యంగా టీచింగ్ అండ్ సైంటిఫిక్ ఉమెన్ ఫ్యాకల్టీకి సంబంధించిన చైల్డ్ కేర్ లీవ్స్‌ను వివరించారు. చైల్డ్ కేర్ లీవ్స్‌ని టీచింగ్ స్టాఫ్‌తో సహా మహిళా ఉద్యోగులందరికీ వర్తింపజేసేలా చూడాలని వీసీని కోరారు. దీంతో పాటు ఇతర సమస్యలను వీసీ దృష్టికి తీసుకొచ్చామన్నారు. మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని వీసీ హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ సూచరిత, డాక్టర్ బాను రేఖ, డాక్టర్ సాలా సౌజన్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సదర్‌కు సర్వం సిద్ధం

- నేడు నార్సింగిలో సదర్ ఉత్సవాలు
- పెద్దఎత్తున దున్నపోతుల తరలింపు





పంజాబ్ నుంచి వచ్చిన దున్నపోతులు

మణికొండ: దీపావళి పండగను పురస్కరించుకుని యాదవులు నిర్వహించే సదర్ ఉత్సవాలకు నార్సింగి సిద్ధమైంది. గురువారం నిర్వహించే సదర్ ఉత్సవాల్లో హల్‌చల్ చేసేందుకు పలు ప్రాంతాల నుంచి దున్న పోతులను తీసుకొచ్చారు. ప్రతి సంవత్సరం నార్సింగి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను నిర్వహిస్తారు. అందులో భాగంగా గురువారం రాత్రి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చౌరస్తాలో ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సంవత్సరం సదర్ ఉత్సవాల్లో సందడి చేసేందుకు 2020, 2021లలో ఆల్ ఇండియా చాంపియన్‌లుగా నిలిచిన పంజాబ్ రాష్ట్రానికి చెందిన దున్నపోతులను రప్పించారు. వాటి విలువ ఒకటి రూ. 5 లక్షలు ఉండగా మరొకటి రూ. 11 లక్షలు ఉంటుందని వెంకటేశ్‌యాదవ్ తెలిపారు. వీటితో పాటు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల నుంచి దున్నపోతులు సదర్‌లో పాల్గొంటాయని, ఉత్సవాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మార్గదర్శకాల ప్రకారం సర్వే చేయాలి

మణికొండ: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను నిర్వహించాలని మణికొండ మున్సిపల్ కమిషనర్ డి. ప్రదీప్‌కుమార్ అన్నారు. బుధవారం సర్వేకు ఎంపిక చేసిన ఎన్యూమరేటర్స్‌కు పంచవటి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ఎలాంటి తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, సర్వే ఫాంలో ఇచ్చిన ప్రతి అంశాన్ని అడిగి నమోదు చేయాలన్నారు. త్వరలోనే సర్వే వివరాల పత్రాలను అందిస్తామన్నారు. మేనేజర్ శ్రీధర్, డీఈ శివసాయి, ఏఈ సంజయ్, టీపీఓ సంతోష్‌సింగ్, టీఎంసీ లక్ష్మీలతో పాటు మున్సిపల్ బిల్ కలెక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.







తప్పిన విద్యుత్ చార్జీల భారం



బీఆర్ఎస్ మణికొండ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధన్‌రాజ్

మణికొండ: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై మోపాలనుకున్న విద్యుత్ చార్జీల భారాన్ని ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ చేపట్టిన ఆందోళనలతో ప్రభుత్వం దిగి వచ్చి చార్జీల పెంపును ఉపసంహరించుకోవటంతో ప్రజలపై పెను భారం తప్పిందని బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ధన్‌రాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు చోట్ల స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి సైతం విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై భారం మోపలేదన్నారు. సకాలంలో రైతుబంధు, రైతు బీమా, పింఛన్‌లు, కల్యాణలక్ష్మి తదితర పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేసిందన్నారు. ఎన్నికల సమయంలో అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం పాలన చేతకాక ప్రజలకు పథకాలను ఎగవేయటంతో పాటు ఆర్థిక భారాన్ని మోపేందుకు సిద్ధం కావటం సిగ్గు చేటన్నారు. నాయకులు ఎం.లక్ష్మయ్య, ఎ.లక్ష్మణ్‌రావు, జి.విఠల్, శ్రీకాంత్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, మల్లేష్, సుమన్, కీర్తిలతగౌడ్, దిలీప్‌కుమార్, కిరణ్, భానుచందర్, సయ్యద్ ఆరీఫ్, బి. శ్రీధర్, ఆర్.సంతోష్‌కుమార్, ఎస్.ప్రకాష్, డి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే పటిష్టంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న మేయర్ లతాప్రేమ్‌గౌడ్

బండ్లగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను సమర్థవంతంగా చేపట్టాలని మేయర్ లతాప్రేమ్‌గౌడ్ అన్నారు. నవంబర్ 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, సమగ్ర కులగణన చేపట్టాల్సిన తీరుపై బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లార్డ్స్ కాలేజ్, షాదాన్ కాలేజ్, ఎస్ఎంపీ మోడల్ స్కూల్లో అధికారులు ఎన్యూమరేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. మేయర్ లతాప్రేమ్‌గౌడ్ కమిషనర్ బచ్చలకూరి శరత్‌చంద్రతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రతి కులంతో పాటు వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులు విద్య, ఉద్యోగం తదితర పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదికను ప్రభుత్వనికి నివేదించాలన్నారు. డీఈ యాదయ్య, ఏఈ రాజ్‌కుమార్, మేనేజర్ మంజుల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల శ్రేయస్సుకు కృషి



మణికొండ: నిత్యం ప్రజల శ్రేయస్సుకు కష్టపడే కార్మికుల శ్రేయస్సుకు తమ వంతు కృషి చేస్తామని మణికొండ కౌన్సిలర్ పి.శైలజ, గండిపేట కౌన్సిలర్ సునీతగణేష్ అన్నారు. దీపావళి పండగను పురస్కరించుకుని మున్సిపల్ కార్మికులను సన్మానించటంతో పాటు వారికి స్వీట్లు, కొత్త దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోజూ ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం వరకు ప్రజలు సుఖమయంగా జీవించేందుకు రోడ్లు ఊడ్చటం, డ్రైనేజీలు క్లీన్ చేయటం, వీధి దీపాలు ఏర్పాటు చేయటం, చెత్తను తొలగిస్తూ కార్మికులు ఎంతో కష్టపడతారన్నారు. వారి పనితోనే మనమంతా సంతోషంగా జీవిస్తున్నామన్నారు. అలాంటి వారికి మున్సిపాలిటీల తరఫునే కాకుండా తమ సొంతంగానూ ఇలాంటి కార్యక్రమాలను చేపడతామన్నారు. మణికొండ ఎంప్లాయిస్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, చైర్మన్ పి.జంగయ్య, నాయకులు రమేష్, ప్రేమ్, మనోజ్, సంతోష్, వసంత, అశోక్, శ్రీనివాస్, అజ్మతుల్లా, గోపాల్, కురుమూర్తి, సత్యప్రసాద్, ప్రకాశ్‌రాజ్ పాల్గొన్నారు.

ఎంజీఐటీలో ఏక్తా దివస్

మణికొండ: కేంద్ర మాజీ హోంమంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని బుధవారం గండిపేటలోని మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) కళాశాలలో ఏక్తా దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... దేశ సమగ్రత, సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాగానే వందలాది సంస్థానాలతో పాటు తెలంగాణను దేశంలో విలీనం చేయించారన్నారు. ఐక్యమత్యమే మన బలం అని చాటిచెప్పిన వ్యక్తి ఆయన అన్నారు. విద్యార్థులందరూ మంచిగా చదువులు, ఆట, పాటల్లో రాణించి జీవితంలో ఉత్తమ స్థానంలో స్థిరపడాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.బాల్‌రెడ్డి, హెచ్ఓడీలు డాక్టర్ ఎం. రవిచందర్, డాక్టర్ వి.హరిలీల తదితరులు పాల్గొన్నారు.



వేడుకగా లక్ష్మీపూజ



లక్ష్మీ పూజలో పాల్గొన్న అధికారులు

మైలార్‌దేవ్‌పల్లి: రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో దీపావళి సందర్భంగా లక్ష్మీదేవి పూజను ఘనంగా నిర్వహించారు. బుధవారం గగన్‌పహాడ్ ఈఆర్‌వో కార్యాలయంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి నాగమణి ఆధ్వర్యంలో పూజను నిర్వహించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ఈడీ రామ్మోహన్, ఎస్ఏవో లోకేశ్వరయ్య, అకౌంట్ ఆఫీసర్లు కొండారెడ్డి, శేఖర్, అసిస్టెంట్ డివిజన్ల ఆఫీసర్లు ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజినీర్లు దుర్గాప్రసాద్, రవీందర్, శ్రీనివాస్, సురేష్ రెడ్డి, మల్లేష్ రాజ్, అమర్ సింగ్, షేక్ బాషా, ప్రవీణ్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ హరిణి, వేణుగోపాల్, ఉద్యోగులు మల్లేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ



శంషాబాద్ రూరల్: రామంజాపూర్‌లో పంచాయతీ కార్మికులకు దీపావళి కానుకగా దాత పుంజాల మహేష్‌కుమార్ దుస్తులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. వారికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శిని సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వరయ్యచారి, రాజేందర్‌రెడ్డి, కృష్ణగౌడ్, భిక్షపతి, రవి, కృష్ణచారి, శ్రీకాంత్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.







కులగణనకు సర్వం సిద్ధం



మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ వెంకన్న

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నవంబర్ 6వ తేదీ నుంచి కుల గణనను నిర్వహించేందుకు అధికారులు తగు ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా హై బీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి చార్మినార్ జోనల్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ అబ్దుల్ వకీల్ అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే ఎలా చేపట్టాలి.. వారు చెప్పిన సమాధానాలను ఎలా పొందుపరచాలి తదితర వాటిపై కూలంకశంగా వివరించారు. సిబ్బందికి ఉన్న అపోహలను తొలగిస్తూ సాయంత్రం వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

మైలార్‌దేవ్‌పల్లి: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని మైలార్‌దేవ్‌పల్లిలో బుధవారం ఘనంగా నిరక్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ కార్యదర్శి వనం జైపాల్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 1920 అక్టోబర్ 31న ఏఐటీయూసీ ఆవిర్భవించిందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి 4 కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. ఇకనైనా కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి ఆనంద్, ఉపాధ్యక్షులు ఎస్.రాజు, శ్రీను, మహేందర్, మురళి, సంతోష, శంకరమ్మ, శామలమ్మ, లక్ష్మి, మంగమ్మ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం



శంషాబాద్ రూరల్: వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. యువత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే జరిగే దుష్పరిణామాలను వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. వీటి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఐపీస్ పి.సాయి చైతన్య, డీసీపీ బి.రాజేష్, అడిషనల్ డీసీపీ కె.రామ్‌కుమార్, ఏసీపీ కె.ఎస్.రావు, డీఎస్పీలు హరిశ్చంద్రరెడ్డి, సుబ్బిరామిరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు కె.నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



రాజేంద్రనగర్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. పేదింటి యువతుల వివాహానికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నాయన్నారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద రాజేంద్రనగర్ మండలంలోని లబ్ధిదారులకు 488 షాదీ ముబారక్, 138 కల్యాణలక్ష్మీ మొత్తం 665 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. తహసీల్దార్ రాములు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు ఖాలేద్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్, రాజేంద్రనగర్ వార్డు అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

బండ్లగూడ: ప్రజావసరాలకు అనుగుణంగా మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కిస్మత్‌పూర్ రాధా రియాలిటీలో నూతనంగా మంచి నీటి సౌకర్యాన్ని కల్పించినందుకు కాలనీవాసులు కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కాలనీవాసులు కలిసి శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొత్తగా ఏర్పాటైన కాలనీలు, బస్తీల్లో సైతం ప్రజల అవసరాలు తెలుకొని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సత్కరిస్తున్న దృశ్యం





